పోటాపోటీగా నామినేషన్ల దాఖలు

నారాయణఖేడ్: నామినేషన్ల దాఖలుకు శుక్రవారం చివరిరోజు కావడంతో 9మంది అభ్యర్థులు 12 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు. ఖేడ్ కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ పటోళ్ల సంజీవరెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి తరఫున నాయకులు రెండు సెట్ల నామినేషన్లు, బీఎస్పీ తరఫున మహ్మద్ అల్లా ఉద్దీన్, యుగతులసి పార్టీ తరఫున సట్టి గోపాల్‌రెడ్డి, బీజేపీ తరఫున జనవాడే సంగప్ప, బహుజన్ రిపబ్లిక్ సోషలిస్టు పార్టీ తరఫున బూతుపల్లి నర్సింహులు, స్వతంత్ర అభ్యర్థిగా పొన్నమాల రుక్మిణి, నీలకంఠి అశోక్‌కుమార్, పుటాల విఠల్ నామినేషన్ దాఖలు చేశారు.

జోగిపేటలో..

జోగిపేట (అందోల్): అందోలు నియోజకవర్గ స్థానానికి 22 మంది అభ్యర్థులు 38 నామినేషన్లను దాఖలు చేశారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పాండు తెలిపారు. బీఆర్ఎస్ తరఫున చంటి క్రాంతికిరణ్, కాంగ్రెస్ తరఫున దామోదర రాజనర్సింహ, బీజేపీ తరఫున బాబు మోహన్, బీఎస్పీ తరఫున ముప్పారం ప్రకాశం, యుగతులసీ పార్టీ తరఫున బేగరి అశోక్, ఏడీఆర్‌పీ తరఫున చంటి అనిల్‌కుమార్, ఇండియా ప్రజాబంధు పార్టీ తరఫున కాసాల ప్రవీణ్, బుజన్ముక్తి పార్టీ తరఫున గుమ్మడి లక్ష్మణ్, భారత చైతన్య యువజన పార్టీ తరఫున దేవదాస్‌లతో పాటు స్వతంత్ర అభ్యర్థులుగా త్రిష దామోదర, గైని కృష్ణ, పొట్టిగల్ల మోహన్, నడిమింటి కష్ణ, శివకుమార్, క్రాంతికుమార్, క్రాంతికుమార్, పడిగె ఈశ్వరయ్య, డేవిడ్, బేగరి రమేష్, సురేఖ, బక్క మల్లేశం తమ నామినేషన్‌పత్రాలను అందజేశారు.

జహీరాబాద్‌లో..

జహీరాబాద్: అసెంబ్లీ స్థానానికి 25 సెట్ల నామినేషన్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్ నామినేషన్ వేశారు. బీజేపీ అభ్యర్థి రాంచందర్ రాజనర్సింహ కేంద్రమంత్రి నారాయణరాణేతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు తరఫున నామినేషన్ వేశారు. విద్యార్థుల రాజకీయ పార్టీ తరఫున నవోదయ సిద్ధు, ధర్మ సమాజ్ పార్టీ తరఫున మ్యాతరి మహేందర్, బహుజన సమాజ్ పార్టీ తరఫున జంగం గోపి నామినేషన్ వేశారు. ఆయా పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులుగా ఉల్లాస్, రమేష్, ప్రవీణ్ కుమార్, శివశంకర్, రాములు, దశరథ్, గుండమ్మ, కృష్ణ, ఎర్రోళ్ల దీపక్, రమేష్, హేమానంద్, చంద్రశేఖర్, రుబీన్, ఎడ్ల చంద్రశేఖర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, బేగరి సిద్ధన్నలు నామినేషన్లు వేశారు. జహీరాబాద్ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 48 సెట్ల నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

మీ బిడ్డగా సేవలందిస్తా

- కార్మికరంగం నుంచి జీవితాన్ని ప్రారంభించా
- ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా
- కాంగ్రెస్, బీజేపీల హామీలు నమ్మొద్దు
- బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి



స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులతో ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: రాబోయే ఎన్నికల్లో మీ బిడ్డగా ఆశీర్వదించి మరోసారి గెలిపిస్తే చివరిశ్వాస వరకూ మీ సేవకుడిగా పనిచేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరులో శుక్రవారం తెలంగాణ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్మిక రంగం నుంచి రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన తనకు కార్మికులు, పరిశ్రమల యజమాన్యాల సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరొందిన పటాన్‌చెరులో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం తెలంగాణ ఇండస్ట్రియల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ విజయానికి సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, అమీన్‌పూర్ జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, పరిశ్రమల సంఘం ప్రతినిధులు గోపాలరావు, ఆనందరెడ్డి, అమరేందర్‌రెడ్డి, రాజేశ్వర్, ఐలా అధ్యక్షుడు రమేష్, మాజీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, బసిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, రంజిత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట

పటాన్‌చెరు టౌన్: ఉనికి కోల్పోతున్న కులవృత్తులకు జీవం పోసిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలంలోని పాటి గ్రామ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ బంధు పథకం ద్వారా కులవృత్తులకు నేరుగా రూ.లక్ష సహాయం అందించడమే కాకుండా సంక్షేమ పథకాల అమలులో బీసీలకు పెద్దపీట వేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్‌యాదవ్, పుష్ప, మాజీ కార్పొరేటర్లు సపానదేవ్, శంకర్‌యాదవ్, శ్రీధర్‌చారి, వడ్ల కాలప్పచారి, చంద్రశేఖర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

తెల్లాపూర్ వడ్డెర సంఘం ఏకగ్రీవ తీర్మానం..

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన వడ్డెర సంక్షేమ సంఘం సమావేశానికి ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డికి మద్దతు తెలియజేస్తూ తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వడ్డెర సంక్షేమ సంఘం ఏకగ్రీవంగా తీర్మానం ప్రకటించింది. అనంతరం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ వడ్డెరల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్‌యాదవ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు యాదయ్య, రాకేష్, జిల్లా అధ్యక్షులు లింగయ్య, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే పారదర్శక పాలన

రామచంద్రాపురం(పటాన్‌చెరు): సీఎం కేసీఆర్ నాయకత్వంలో అవినీతికి తావు లేకుండా పూర్తి పారదర్శకతతో పరిపాలన అందిస్తున్నామని ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని స్నేహలేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్, 1, 2, 3 వార్డుల్లో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంపై శ్రద్ధలేని ప్రతిపక్షాలు కేవలం సీట్లను అమ్ముకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్లు పుష్ప, సింధురెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, పార్టీ సర్కిల్ అధ్యక్షుడు పరమేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గజమాలతో ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణులు



ప్రచారం నిర్వహిస్తున్న మహిపాల్‌రెడ్డి, నాయకులు

మంగంపేటలో ఇంటింటి ప్రచారం

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని మంగంపేట గ్రామంలో మాజీ సర్పంచ్ మాచబోయిన మల్లేశం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్ రెడ్డికి మద్దతుగా శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, రాష్ట్ర నాయకులు వెంకటేశంగౌడ్, సర్పంచ్ రూపేరావు నరేందర్, ఉపసర్పంచ్ నక్క నాగరాజు, నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

క్లుప్తంగా..

వ్యర్థ జలాల తరలింపు

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని గడ్డపోతారం పారిశ్రామికవాడలోని లూపెయింట్ పరిశ్రమ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా రాత్రి సమయంలో వ్యర్థ జలాలను తరలించారు. విషయం తెలుసుకున్న స్థానికులు వ్యర్థ జలాలను తరలిస్తున్న ట్యాంకర్‌ను అడ్డుకున్నారు. అనంతరం స్థానిక నాయకులు పీసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. వ్యర్థ జలాలను తరలించే పరిశ్రమపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

ఆలయ అభివృద్ధికి కృషి

జిన్నారం(పటాన్‌చెరు): దాతల సహకారంతో దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవాలయ ఈఓ శశిధర్, నిర్వాహకులు సోమయ్య తెలిపారు. బొంతపల్లిలోని వీరభద్రస్వామి ఆలయం ఆవరణలో అంజిరెడ్డి అనే భక్తుడు నిర్మించిన సత్రంను శుక్రవారం ప్రారంభించారు.

'కాటా'ను గెలిపించుకుంటాం

జిన్నారం(పటాన్‌చెరు): నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కాటా శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించుకుంటామని ఎంపీపీ రవీందర్‌గౌడ్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డెకృష్ణ అన్నారు. జిన్నారంలో శుక్రవారం వారు మాట్లాడుతూ కాటా శ్రీనివాస్‌గౌడ్ పార్టీకి చేసిన సేవలను అధిష్టానం గుర్తించిందన్నారు. పార్టీలో ఉన్న ప్రతిఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగుతామని తెలిపారు. పార్టీలో చేరేవారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు.

ఓటును వినియోగించుకోండి

సంగారెడ్డి టౌన్: దివ్యాంగులు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి నగేష్ సూచించారు. ఈ మేరకు దివ్యాంగులకు ఓటుహక్కుపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ లిపిలో ఉన్న కరపత్రాలను అవిష్కరించారు. అనంతరం నగేష్, కలెక్టరేట్ ఏఓ పరమేష్, జిల్లా సంక్షేమ అధికారి సంధ్యారాణి, మాట్లాడుతూ దివ్యాంగులు, వినికిడి లోపం గలవారు అంధుల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపులు, వీల్‌చైర్లు, మెడికల్ వసతులు, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంటి వద్ద నుంచే ఓటుహక్కును వినియోగించుకోవచ్చని సూచించారు. దివ్యాంగుల సంస్థల ప్రతినిధులు, సంఘ సభ్యులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అలయ్ బలయ్ తీసుకుంటే తప్పేంటి?

- మాజీ మంత్రి బాబుమోహన్ ధ్వజం

మునిపల్లి(అందోల్): కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహతో అలయ్ బలయ్ తీసుకుంటే తప్పా అని బీజేపీ అభ్యర్థి బాబు మోహన్ అన్నారు. మండల పరిధిలోని అంతారం జీవన్ముక్త సంస్థానంలో పాండురంగ విఠలేశ్వర, రుక్మాబాయి దేవతామూర్తులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బాబుమోహన్ మాట్లాడుతూ గురువారం జోగిపేటలో నామినేషన్ వేయడానికి వెళ్తున్న సమయంలో దామోదర రాజనర్సింహ ఎదురుగా వస్తే మాట్లాడి అలింగనం చేసుకొని మాట్లాడడం తప్పా అన్నారు. ఈ విషయంపై కొంతమంది రాద్ధాంతం చేయడం అవివేకమన్నారు. కార్మికశాఖ మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని తెలిపారు. త్వరలోనే ఇంటింటి ప్రచారం ప్రారంభిస్తామని తెలిపారు.

జీవితాంతం మీ రుణం తీర్చుకుంటా

- ప్రజా సమస్యలను బీఆర్ఎస్ విస్మరించింది
- ఆరు గ్యారంటీలను అమలుచేస్తాం
- కాంగ్రెస్ అభ్యర్థి ఎ.చంద్రశేఖర్
- భారీ జన సందోహంతో నామినేషన్ దాఖలు



నామినేషన్ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి చంద్రశేఖర్

జహీరాబాద్: రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తే జీవితాంతం మీ రుణం తీర్చుకుంటానని మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి ఎ.చంద్రశేఖర్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్నారనడానికి తరలివచ్చిన భారీ జనమే ఇందుకు నిదర్శనమన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిగా విస్మరించారని, కేవలం ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకు వస్తారని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సాధించిందేమిటో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌తోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. చేయి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కర్ణాటక ఎమ్మెల్యే శివన్న మాట్లాడుతూ కాంగ్రెస్‌పై ఇతర పార్టీలు చేసే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని సూచించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తున్నామని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం చంద్రశేఖర్ భారీర్యాలీతో ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఉజ్వల్‌రెడ్డి, పార్టీ పరిశీలకుడు మునియప్పన్, నియోజకవర్గం కో–ఆర్డినేటర్ గిరిధర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ ఖాజా, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న ఎ.చంద్రశేఖర్

బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు, నాయకులు, కార్యకర్తలు

- మేనిఫెస్టోపై ప్రజలకు పూర్తి భరోసా
- ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు
- అభివృద్ధిని చూసే ఓటేయాలని పిలుపు
- జహీరాబాద్‌లో ముమ్మర ప్రచారం

జహీరాబాద్: బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని రాచన్నపేట, సుభాష్‌గంజ్, హౌసింగ్‌బోర్డు కాలనీల్లో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అన్నివర్గాల ప్రజల మన్ననలు పొందుతోందన్నారు. సీఎం కేసీఆర్ అందిస్తున్న పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఇచ్చే హామీలను ప్రజలు నమ్మొద్దని సూచించారు. బాధ్యతాయుతమైన బీఆర్ఎస్ మెనిఫెస్టోతోనే ప్రజలకు భరోసా లభిస్తుందని వివరించారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం, ఐడీసీ చైర్మన్ తన్వీర్, నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి దేవిప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, డీఆర్‌యూసీసీ సభ్యుడు షేక్‌ఫరీద్, బీఆర్ఎస్ నాయకులు మంకాల్ సుభాష్, అల్లాడి నర్సింహులు, తంజీం, చందు, నామ రవికిరణ్, సతీష్, మంజుల, వెంకట్, సుధీర్‌కుమార్, నర్సింహారెడ్డి, యాకూబ్, మొహియొద్దీన్, రాములు నేత, అబ్దుల్లా, జహంగీర్, అరుణ్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్‌రావు, నాయకులు, కార్యకర్తలు

న్యాల్‌కల్(జహీరాబాద్): బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటేయ్యాలని ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్ రావు కోరారు. మండల పరిధిలోని రాజోల, కల్బేమల్, బసంత్‌పూర్, మెటల్ కుంట గ్రామాల్లో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాలించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, ఇప్పుడు మరోసారి అవకాశమిస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. న్యాల్‌కల్ మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశానని వివరించారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవిందర్, మాజీ అధ్యక్షుడు నర్సింహరెడ్డి, నాయకులు భాస్కర్, పాండురావు పాటిల్, బస్వరాజ్‌పాటిల్, సుధీర్ పాల్గొన్నారు.

ప్రచార రథాలు ప్రారంభం

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న జొన్నలగడ్డ మల్లికార్జున్ శుక్రవారం ఐదు ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంగా పేరుగాంచిన పటాన్‌చెరు ప్రాంతంలో లక్షలాది మంది కార్మికుల కనీస వేతనాల కోసం, వారి హక్కుల కోసం పోరాటం చేస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాజయ్య, సాయిలు, నరసింహారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు నాయకులు యాదవరెడ్డి, పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని గణేష్‌పూర్, హుస్సెళ్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సెళ్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్‌కు నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవిందర్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ అభ్యర్థి మాణిక్‌రావును అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. మాజీ అధ్యక్షుడు నర్సింహరెడ్డి, ప్రజాప్రతినిధులు గౌసోద్దీన్, భాస్కర్, నాయకులు కిష్టారెడ్డి, మల్లప్ప, అశోక్‌పటేల్, పాల్గొన్నారు.

కాషాయ జెండా ఎగరేస్తాం

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తామని కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలశాఖ మంత్రి నారాయణ తాతు రాణే అన్నారు. శుక్రవారం బీజేపీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థి దామోదర్ రాంచందర్ నామినేషన్ వేయనున్న సందర్భంగా ర్యాలీలో పాల్గొన్నారు.

బీజేపీతోనే న్యాయం..

పటాన్‌చెరు టౌన్: బీజేపీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ అభ్యర్థి నందీశ్వర్‌గౌడ్ అన్నారు. పాశమైలారం, క్యాసారం, నందిగామ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టూరిస్టుల మాటలు నమ్మొద్దు

- బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్



తొగర్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్, నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): ఎన్నికల సమయంలో టూరిస్టుల మాదిరిగా వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మొద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. మండల పరిధిలోని తొగర్‌పల్లి, అలియాబాద్, గిర్మాపూర్, గారకుర్తి గ్రామాల్లో శుక్రవారంప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత ఎమ్మెల్యే జగ్గారెడ్డి గెలిచినప్పటి నుంచి మీ గ్రామంలోకి ఎప్పుడైనా వచ్చారా అని అడిగారు. గత ఎన్నికల్లో ఓడినప్పటికీ అభివృద్ధికి సహకరించానని తెలిపారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు విఠల్, మండల ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, నాయకులు పాండురంగం, రాజు, నాగేష్, మల్లేశం, ఫహీం. గౌరిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, ఎర్రోళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

సుగంధ ద్రవ్యాలపై అవగాహన

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని అనంతసాగర్ రైతువేదిక వద్ద పసుపు, మిర్చితో పాటు ఇతర సుగంధ ద్రవ్యాలపై వ్యవసాయశాఖ, ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఉన్నతికి చేపట్టిన పలు కార్యక్రమాలు, సేంద్రియ వ్యవసాయం, జీవన ఎరువులు, విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెట్ లింకేజ్, ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ, సహకార వ్యవస్థ, తదితర అంశాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ హార్టికల్చర్–సెరికల్చర్ అధికారిణి శైలజ, సదాశివపేట్ జీవ నియంత్రణ వ్యవసాయ అధికారిణి ప్రేమలత రెడ్డి, ఏఈఓ మనోహర్, స్పైసెస్ బోర్డ్ ఇండియా డివిజనల్ ఆఫీస్ ఇన్‌చార్జి శివకుమార్, రైతు ప్రతినిధులు జైపాల్, మాణిక్‌రెడ్డి, రాములు, లక్ష్మణ్‌గౌడ్, ప్రవీణ్, దేవదాస్, వహీద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలు మోసం చేశాయి.. ప్రజలు కాదు

- బీఎస్పీ అభ్యర్థి నీలం మధు

పటాన్‌చెరు టౌన్: పార్టీలు నమ్మించి మోసం చేశాయి.. కానీ పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలు మాత్రం తన పక్షాన ఉన్నారనడానికి నామినేషన్ ర్యాలీ నిదర్శనమని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు భారీ ర్యాలీతో శుక్రవారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఆత్మగౌరవ పోరాటాన్ని అవహేళన చేసేలా ప్రవర్తించాయని విమర్శించారు. కష్టకాలంలో అండగా నిలబడి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

'కాంగ్రెస్, బీజేపీలు దొందు దొందే'

ఝరాసంగం: కాంగ్రెస్, బీజేపీలు దొందు దొందేనని సీడీసీ చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్ ఎద్దేవా చేశారు. ఝరాసంగంలో శుక్రవారం బీఆర్ఎస్ గ్రామస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావును గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశం, సర్పంచ్ జగదీశ్వర్, టౌన్ అధ్యక్షుడు ఎజాజ్ బాబా, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నరసింహగౌడ్, నాయకులు సంతోష్ కుమార్ పాటిల్, నాగన్నపాటిల్, నగేష్ సజ్జన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామచంద్రాపురం పట్టణంలోని కానుకుంటలోని యూటర్న్ వద్ద రోడ్డు దాటుతున్న మహిళను నల్లగండ్ల వైపు నుంచి లింగంపల్లి వైపు వస్తున్న రెడీమిక్స్ లారీ వేగంగా వచ్చి మహిళను ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలైన ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి వివరాలు లభించలేదని, ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉరేసుకొని ఆత్మహత్య

న్యాల్‌కల్(జహీరాబాద్): మద్యం మైకంలో వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని శంశల్లాపూర్ గ్రామశివారులో చోటుచేసుకొంది. హద్నూర్ ఎస్ఐ రామానాయకుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ప్రభు(35)కు నాలుగేళ్ల క్రితం వివాహమైంది. కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో గురువారం ఇంటి నుంచి వెళ్లిన ప్రభు మద్యం మత్తులో శంశల్లాపూర్ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతానికి వెళ్లి చెట్టుకు ఉరేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.